

ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
ఆదివారం 16 నవంబర్ 2025 | పేజీలు : 10

## ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కు ఆధార్ కార్డ్ ఫీడింగ్ తప్పని సరి

మహబూబ్‌నగర్, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం ఆధార్ సీడింగ్ తప్పనిసరి అని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా లో గల అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్ళలో చదువుతున్న 5 నుండి 10 వ తరగతి ఎస్సీ విద్యార్థులకు స్కాలర్ షిప్ రిజిస్ట్రేషన్ కోసం బ్యాంకు అకౌంట్ కు ఆధార్ సీడింగ్ తప్పని సరిగా చేయాల్సిందిగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు సునీత తెలిపారు. ఈ ప్రాసెస్ ను ఈ నెల 30 లోగా చేసుకోవాలని తెలిపారు. ఆధార్ సీడింగ్ చేస్తేనే స్కాలర్షిప్ పడుతుందని తెలిపారు.



## “బ్యాంక్ గ్యారంటీ లేకుండా ధాన్యం లేదు”

- రైస్ మిల్లర్లకు కఠిన హెచ్చరిక జారీ చేసిన కలెక్టర్
- జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు కలెక్టర్ దిశానిర్దేశం
- బ్లాక్‌స్పాట్‌ల గుర్తింపు-భద్రతా చర్యలపై సమీక్ష
- మహబూబ్ నగర్ జిల్లాలో ‘లిసెన్ టు చిల్డ్రన్’ కార్యక్రమం

## హోమ్ గార్డ్స్‌కే కాదు కుటుంబాల భవిష్యత్తుకూ భద్రత





జిల్లా ఎస్పీ జానకి ఆధ్వర్యంలో హెల్త్ లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన

టర్మ్ ఇన్సూరెన్స్ / లైఫ్ కవర్ తీసుకోవడం కుటుంబ ఆర్థిక భరోసా

మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీ తోనే పేద ప్రజల సొంతింటి కల సహకారం

కల్వకుర్తి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి)’ కాంగ్రెస్ పార్టీతోనే పేదల సొంతింటి కల సహకారం అవుతుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామంలో ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయింది. దాంతో ఇల్లు యజమాని పోలేమోని అనిత శంకర్ దంపతులు మండల పరిధిలో మొట్టమొదట పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారి ఆహ్వానం మేరకు ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించాడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్



చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానేటీరింగ్ కమిటీ మెంబర్ జిల్లా రాములు, నాయకులు సంజీవ్ యాదవ్, మాజీ సర్పంచ్ రాకేష్ కుమార్, ఎంపీడీవో వెంకట రాములు, హౌసింగ్ డిఇ కేదార్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, నాయకులు మట్ట నాగయ్య, భూపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద త్తున పాల్గొన్నారు.

## “ర్యాగింగ్ సరదా కాదు – నేరం”



పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థులకు అవగాహన కల్పించిన డిఎస్పీ వెంకటేశ్వర్లు

మహబూబ్ నగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లాలో ప్రజా భద్రత పోలీసు బాధ్యత క్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశానుసారం, మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం పాలమూరు యూనివ ర్సిటీ సమావేశ మందిరంలో “యాంటీ ర్యాగింగ్ అవగాహనా కార్యక్రమం” నిర్వహి ంచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి వెంకటేశ్వర్లు విద్యార్థులతో చర్చించారు.

**ర్యాగింగ్ నేరమే - భవిష్యత్తును చెడగొడుతుంది**

సీనియర్ విద్యార్థులను ఉద్దేశించి డిఎస్పీ మాట్లాడుతూ “ర్యాగింగ్ ఎప్పటికీ సరదా కాదు, అది చట్టపరమైన నేరం. ఒకరిని వేధించడం మీ కెరీర్‌ను ప్రమాదంలో పడేస్తుంది. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టే లా ప్రవర్తించాలి” అని హెచ్చరించారు. డిఎస్పీ వెంకటేశ్వర్లు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ “మీరు ర్యాగింగ్‌కు గురైతే వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీ, అధ్యాపకులు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వండి. భయపడాల్సిన అవసరం లేదు అని తెలిపారు. బాధితుల గోప్యతను పోలీసులు 100% రక్షిస్తారు. పోలీసులు మరియు కళాశాల యాజమాన్యం విద్యార్థుల రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి అని తెలిపారు. ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ సిబ్బంది, రూరల్ ఎస్సై విజయ్‌కుమార్ బృందం, అధ్యాపకులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, సురక్ష కళాబృందం, షీ టీమ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు హాజరయ్యారు.

## హోమ్ గార్డ్సకే కాదు కుటుంబాల భవిష్యత్తుకూ భద్రత

మహబూబ్‌నగర్, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )"హోమ్ గార్డ్స్ ప్రతి ఆపదలో ముందుండి పనిచేస్తారు. వారి కుటుంబాల ఆర్థిక భద్రతను కాపాడటం అందరి బాధ్యత" అని ప్రశంసించారు. ఇటీవలి కొన్ని అనుకోని మరణాల ఘటనలను ప్రస్తావిస్తూ, అలాంటి సందర్భాల్లో కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక లోటును నివారించేందుకు హెల్త్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా అవసరమని తెలిపారు.టర్మ్ ఇన్సూరెన్స్ / లైఫ్ కవర్ తీసుకోవడం కుటుంబ ఆర్థిక భరోసాకు అతి ముఖ్యమని చెప్పారు. చిన్న ఆరోగ్య సమస్యలు కూడా పెద్ద ఖర్చులకు దారితీయవచ్చని, అందుకే హెల్త్ ఇన్సూరెన్స్ చాలా అవసరమని సూచించారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా సేవింగ్స్ ప్లాన్‌లు, విద్యా పాలసీలు తీసుకోవడం మంచిదని సూచించారు. యాక్సిస్ బ్యాంక్ అందిస్తున్న తక్కువ ప్రీమియం, ఫ్యామిలీ కవర్, క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ వంటి ప్రయోజనాలను హోమ్‌గార్డ్స్ తప్పకుండా వినియోగించు కోవాలని సూచించారు. హోమ్ గార్డ్స్ సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ నగేష్, అడ్మిన్ కృష్ణయ్య, అర్ ఎస్ ఐ లు మరియు భారీ సంఖ్యలో హోమ్ గార్డ్స్ హాజరయ్యారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు




కల్వకుర్తి నవంబర్ 15 (ప్రజా జ్యోతి):మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా మహాసభ శనివారం కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా నాయకులు శివరాములు అధ్యక్షతన జరిగినది ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూమధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఇస్తున్నటువంటి గౌరవ వేతనం 2000 వారికి వచ్చే బిల్లులు వారి అకౌంట్లో ఎప్పుడు పడుతాయో ఎన్ని నెలలకు పడతాయో తెలియని పరిస్థితిని మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ఏ పార్టీ అధికారంలో వచ్చినప్పటికీ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు పదివేల వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్న దాని ఊసే ఎత్తటం లేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు నెలకు పదివేలు వేతనం ఇవ్వాలని సంవత్సరానికి రెండు జతలు దుస్తులు మరియు పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ సబ్సిడీ గ్యాస్ వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని తెలిపారు. ఈనెల 17, 18 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల రాష్ట్ర మహాసభ జరగబోతుందని ఆ మహాసభలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలపై చర్చించి రాబోయే రోజుల్లో వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.బాలస్వామి సిఐటియు నాయకులు విజయ్ గౌడ్. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా నాయకురాలు నిర్మల, శాంతమ్మ, స్రవంతి, చంద్రకళ,జహీదా యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# "బ్యాంక్ గ్యారంటీ లేకుండా ధాన్యం లేదు"

మహబూబ్ నగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఖరీఫ్ ధాన్యం మిల్లింగ్ ప్రక్రియలో పారదర్శకతను, ప్రభుత్వానికి భద్రతను కల్పించే దిశగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కీలక నిర్ణయాలు ప్రకటించారు. మిల్లింగ్ కెపాసిటీలో 10 శాతం బ్యాంక్ గ్యారంటీ సమర్పించని రైస్ మిల్లర్లకు ఈ ఏడాది ధాన్యం కేటాయింపు ఏ పరిస్థితిలోనూ ఉండదని స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రైస్ మిల్లర్ల సమావేశంలో మాట్లాడారు. 92 మిల్లుల్లో 42 మాత్రమే గ్యారంటీ ఇచ్చారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 92 రైస్ మిల్లుల ఉన్నప్పటికీ, గత మూడు నెలల నుంచి పలుమార్లు నోటీసులు, సమావేశాలు నిర్వహించినప్పటికీ కేవలం 42 మంది మిల్లర్లు మాత్రమే నామమాత్రంగా బ్యాంక్ గ్యారంటీ సమర్పించారని అధికారులు నివేదించడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

**బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి - ప్రభుత్వం ఆదేశాలు**

మిల్లింగ్ కెపాసిటీలో 10% బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి, బ్యాంక్ గ్యారంటీ సమర్పించిన వారికి మాత్రమే ధాన్యం కేటాయింపు, గ్యారంటీ ఇవ్వని మిల్లర్లకు ధాన్యం అలోట్మెంట్ అసంభవం అని పేర్కొన్నారు. "ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. గ్యారంటీ లేకుండా ధాన్యాన్ని ఇవ్వడం ప్రశ్నే లేదు. జిల్లాలోని అన్ని మిల్లర్లు నియమాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి" అని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ లు, జిల్లా రైస్ మిల్లుల అధ్యక్షులు అశోక్, జిల్లాలోని రైస్ మిల్లర్లు, పాల్గొన్నారు.

**అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా వినూత్న ప్రయత్నం**

మహబూబ్ నగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లాలోని బాలల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, బాలల సమగ్ర అభివృద్ధికి కొత్త దారులు తెరవడానికి మహబూబ్ నగర్ జిల్లా పరిపాలన వినూత్న చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 20న జరగనున్న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారంతో 'లిసెన్ టు చిల్డ్రన్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రకటించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్, పంచాయతీ రాజ్, కార్మిక శాఖ తదితర విభాగాల సూపర్వైజర్లు, అధ్యాపకులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.



కలెక్టర్ మాట్లాడుతూ"పిల్లలకు హక్కులు ఉంటాయి. వారిని వినే ప్రక్రియే లిసెన్ టు చిల్డ్రన్. పిల్లలు ఎదుర్కొనే సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వాటిని శాఖల సమన్వయంతో పరిష్కరించడం మా లక్ష్యం" అన్నారు. జిల్లాలోని 17 మండలాలు, 3 మున్సిపాలిటీలలో మొత్తం 20 కేంద్రాల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 4 గ్రూపులుగా పిల్లల విభజన ప్రతి మండలంలో 12%-%15 ఏళ్ల బాలురు : 15 మంది, 12%-%15 ఏళ్ల బాలికలు : 15 మంది, 16%-%18 ఏళ్ల బాలురు : 15 మంది,16%-%18 ఏళ్ల బాలికలు : 15 మంది ప్రతి గ్రూపుతో ముగ్గురు టీచర్లు సంధానకర్తలుగా పని చేస్తారని తెలిపారు. బడిలో లేని పిల్లలు, ప్రత్యేక అవసరాలు ఉన్నవారు, వలస పిల్లలు, అనాథలు వంటి అన్ని వర్గాలు ఇందులో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.

**పిల్లలు చెప్పేది అమూల్యం : యూనిసెఫ్ కన్సల్టెంట్ డా. ఫిలిప్స్**

యూనిసెఫ్ కన్సల్టెంట్ డా. ఫిలిప్స్ మాట్లాడుతూ "లిసెన్ టు చిల్డ్రన్ అనేది కార్యక్రమం కాదు... ఇది ఒక దృక్పథం. పిల్లల అనుభవాలు, భావాలు, సమస్యలు పరిపాలనకు దిశానిర్దేశం చేసే విలువైన సమాచారం" అన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో పిల్లలతో ఎలా మాట్లాడాలి, వారి నుంచి ఎలా అభిప్రాయాలు సేకరించాలి అనే అంశాలపై సుదీర్ఘ అవగాహన ఇచ్చారు. జిల్లాలో పిల్లల కేంద్రిత పరిపాలనకు నాంది అని ఈ కార్యక్రమం అనంతరం పిల్లల మీద ఆధారపడి ప్రభుత్వ సేవలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి కొత్త దారులు ప్రారంభమవుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహిళా - శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా, జిల్లా విద్యా శాఖాధికారి ప్రవీణ్ కుమార్, పంచాయతీ అధికారి నిఖిల తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లాలో జరుగుతున్న రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఎస్పీ దరావత్ జానకి తో కలిసి పోలీస్, రవాణా, నేషనల్ హైవేస్, ఆర్ బి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి రోడ్ సేఫ్టీ చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తించి, వాటిపై తక్షణమే భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. రహదారులపై అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ లిమిట్ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, బ్రిడ్జిల వద్ద రిఫ్లెక్టర్ స్టిక్కర్లు, ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. బాలానగర్, మూసాపేట బ్రిడ్జిల వద్ద నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వీస్ రోడ్లను సక్రమంగా నిర్వహించాలని నేషనల్ హైవే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వీస్ రోడ్లలో లైటింగ్, రోడ్డు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు.

అలాగే ఎన్హెచ్-44, ఎన్హెచ్-167లపై రహదారుల అందం మరియు భద్రత కోసం మీడియన్ ప్లాంటేషన్ చేయాలని సూచించారు. బాలానగర్, మూసాపేట, దివిటిపల్లి ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి రోడ్లను పునరుద్ధరించడంపై కూడా ఆయన దృష్టి సారించారు. రహదారి లోపాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తుగా గుర్తించి మరమ్మత్తులు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్పీ దరావత్ జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఈ.ఈ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, రవాణా, ఆర్టీసీ, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి కాపాడుకుంటూ అభివృద్ధిలో ముందుండాలి







### నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

## అత్యంత ఘనంగా నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాలు

నాగర్ కర్నూల్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని సంస్కృతి పరంగా ఆర్థికంగా విద్యా పరంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ఎంతో విలువలున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత గిరిజనుల అందరి పైనే ఉంటుందని, బిర్సా ముండా ఆశయాలు ఆదర్శాలను ముందుకు తీసుకో పోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా గుజరాత్ లోని దేడియాపాడ నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించి, ప్రసంగించారు.

ప్రధాని ప్రసంగ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన ఆదివాసి నాయకులు మహిళలు విద్యార్థులు తదితరులు ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు. అంతకుముందు కలెక్టర్, అధికారులు గిరిజన సంఘాల నాయకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ.గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, గిరిజనులు, బంజారాల ప్రాముఖ్యతను చాటే సాంస్కృతిక, సాంప్రదాయ కట్టుబాట్లు, ఆచారాలను కాపాడుకుంటూనే హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నవంబర్ 15 నాడు బిర్సా ముండా జయంతిని 'జన్ జాతీయ గౌరవ్ దివస్'గా ప్రకటిస్తూ జయంతి ఉత్సవాలను ఘనంగానిర్వహించుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. విస్మృత పోరాట యోధుణ్ణి స్మరించుకోవడం, ఆదివాసీల్లో పోరాట భావాలను రగిలించిన తొలి వీరుడు బిర్సా ముండా అని కలెక్టర్ స్పష్టం చేశారు. నాటి బెంగాల్ ప్రావిన్స్లోని బిహార్‌లో ఆదివాసీల రాజ్యాన్ని తేవటానికి సమరశంఖం పూరించాడు. ఆయన తన ఆదివాసీ ప్రజలకు 'రాణి రాజ్యానికి అంతం పలుకుదాం–మన రాజ్యాన్ని స్థాపిద్దాం' అనే నినాదం ఇచ్చాడు అని తెలిపారు. ఈ నినాదం ప్రజలను తిరుగుబాటు వైపుకు నడిపించింద న్నారు.ముండా తెగకు చెందిన సుగుణ, కార్మిహాలు దంపతులకు 1875 నవంబర్ 15న ఛోటానాగపూర్ సమీప చెల్కడ ప్రాంతంలోని బాబా గ్రామంలో ఆయన జన్మించాడు.ప్రాథమిక విద్యను కొద్దికాలం అభ్యసించిన తర్వాత ఒక జర్మన్ మిషనరీ స్కూల్లో చేరాడు. పాఠశాలలో చేరాలంటే క్రైస్తవుడై ఉండాలన్న నిబంధన ఉండడం వల్ల ఆయన మత మార్పిడి చేసుకున్నాడు. అయితే కొన్నేళ్లలోనే స్కూల్ నుంచి బయటికి వచ్చి క్రైస్తవాన్ని త్యజించి తన సొంత ఆదివాసీ ఆచారాలనే ఆచరించడం ప్రారంభించాడు. ఆదివాసీలందరినీ స్థానిక విశ్వాసాలనే అనుసరించమని బోధించాడు.

తాను తన జాతీయులను ఉద్ధరించడానికి అవతరించినట్లు ప్రకటించాడు. ఆయన బోధనలు ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేశాయని చెప్పారు.ముండా ప్రజలు ఆయన్ని దేవునిగా భావించి 'భగవాన్' అని పిలవడం ప్రారంభించారు. అయితే బిర్సా ముండాను అనుసరించనివారు ఊచకోతకు గురవుతారనే గాలివార్త ప్రచారంలోకి రావడంతో ఆయన్ని బ్రిటిష్వాళ్లు ఛోటానాగపూర్ ప్రాంతంలో 1895 ఆగస్టులో అరెస్ట్ చేసి రెండేళ్లకు పైగా జైల్లో ఉంచారు.దీంతో ఆయన విడుదల కోరుతూ జాతీయోద్యమకారులు పెద్దఎత్తున బ్రిటిషర్లపై ఒత్తిడి తెచ్చారు. ప్రభుత్వం ఎట్టకేలకు 1897 నవంబర్లో బిర్సాని విడుదల చేసిందని కలెక్టర్ చెప్పారు.ఆ రోజుల్లో బ్రిటిష్వాళ్లు, వాళ్ల తాబేదార్లు ఆదివాసీల సాగు భూములపై పన్నులు విధిస్తూ... వాటిని కట్టకపోతే ఆ భూములను జమీందారీ భూములుగా చాలా మంది మార్చేవారు. నాగర్ కర్నూలు జిల్లాలోని గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల ను ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి తీసుకువచ్చారు. అంతకుముందు బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వివిధ గిరిజన పాఠశాలలకు చెందిన విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేలా నిర్వహించిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ అధికారులు, సిబ్బంది, గిరిజనులు ఆయా గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గిరిజన నాయకులు మంగ్య నాయక్, దేశ్య నాయక్, కే రవి, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, వార్డెన్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు గిరిజన మహిళలు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

**మహబూబ్‌నగర్, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిది** జాతీయ గిరిజన గౌరవాన్ని పొగొట్టిన మహానాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాల సందర్భంగా, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం "జన్ జాతీయం గౌరవ్ దివస్" కార్యక్రమం నిర్వహించారు. మహబూబ్‌నగర్ బోయపల్లి రోడ్‌లోని గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్ లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యక్షంగా వీక్షించారు. భగవాన్ బిర్సా ముండా త్యాగాలకు స్మరణ ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు బిర్సా ముండా జీవిత గాథ, ఆయన చేసిన త్యాగాలు, ఆదివాసీ హక్కుల కోసం చేసిన పోరాటాల గురించి తెలుసుకున్నారు.

### గిరిజన అభివృద్ధికి భారీ నిధులు : పీఎం మోదీ

ఆన్లైన్ ప్రసంగంలో ప్రధానమంత్రి మోదీ పేర్కొంటూ "పీఎం జన్ మన్", "దర్తీ ఆభా" కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా గిరిజనుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేశామని,గిరిజనులకు విద్య, ఆరోగ్యం, త్రాగునీరు, ఉపాధి అవకాశాలు, విద్యుత్, నివాస గృహాలు, రహదారులు, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఇక ముందూ గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు భారీ నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్, జిల్లా ప్రభారి ప్రదీప్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ జమీల్, ఎటిడిఓ ఆర్. చిన్యా నాయక్, ఉపాధ్యా యులు, ఏఎన్ఎంలు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

### నిడ్జింత గ్రామంలో ...

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్ 15:ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాని గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో డీలర్ పాండు నాయక్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలోని రాంచీ సమీపంలో గల ఉలిహాట్ ప్రాంతంలో 1875 నవంబర్ 15న బిర్సాముండా జన్మించాడు. తండ్రి సుగుణా ముండా, తల్లి కర్మిహాట్. 'ముండా' అనేది ఆ రాష్ట్రంలోని అతి ప్రాచీనమైన ఆదివాసీ తెగ కాగా, పుట్టిన రోజును బట్టి బిర్సా అనే పేరును ఆయనకు పెట్టారు అని అన్నారు. అనంతరం నిడ్జింత గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జీపిఓ శివప్ప,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి,మరియు గ్రామ నాయకులు డ్రైవర్ అంజిలయ్య,శ్రీనివాస్ రెడ్డి,సీతారాం నాయక్,చెన్నూరు కృష్ణారెడ్డి, కావాలి దస్తప్ప, మల్లేష్ పాల్గొన్నారు

# పేద ప్రజల కోసమే.. కంటి వైద్య శిబిరం

### అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి విజయవంతంగా కొనసాగుతున్న కంటి ఆపరేషన్లు

**అచ్చంపేట నవంబర్ 15 (ప్రజా జ్యోతి)** కంటి శుక్లాలతో బాధపడుతున్నపేద ప్రజల బాధితుల కోసం, ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అండపల్లి జలంధర్ రెడ్డి స్వస్థం చేశారు. అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి శుక్లాలు ఉన్నవారికి ఆపరేషన్లు చేయడం జరిగిందని డాక్టర్ ఆలక్, డాక్టర్ బన్నాల పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేసుకున్న బాధితులు మాట్లాడుతూ. ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలతో మాలాంటి పేద అభాగ్యులకు కంటి లో వెలుగులు నింపిన, అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సోదరులైన అండపల్లి రామకృష్ణారెడ్డి, అండపల్లి జలంధర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ బృందంతోపాటు ఆర్గనైజింగ్ రేనయ్య పాల్గొన్నారు





## ఉసిరి చెట్టుకు ఘనంగా పూజలు

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడి కేంద్రంలో శనివారం రోజు ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు మరియు ఉపాధ్యాయులు చిన్నారులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉసిరి చెట్టుకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సోనీ బీసీ కాలనీ ప్రధానోపాధ్యాయులు కల్పన అంగన్వాడి కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికారులు వనమహోత్సవం సందర్భంగా అధికారుల భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు కమల సుగుణ బాయ్ సువర్ణ మహేశ్వరి ఎల్లమ్మ, ఆయాలు ఉడత రాధమ్మ పాల్గొన్నారు.

## ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఉపన్యాస పోటీలు




**మహబూబ్‌నగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ ఆటానమస్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నవంబర్ 14న ప్రథమ సంవత్సరం లైఫ్ సైన్సెస్ విద్యార్థినుల కోసం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు చురుకుగా పాల్గొని అవగాహనతో కూడిన ప్రసంగాలతో కార్యక్రమాన్ని మరింత ప్రాముఖ్యతతో నింపారు. ఉపన్యాసాల్లో విద్యార్థినులు డయాబెటిస్ నివారణ, నియంత్రణ, జీవనశైలిలో మార్పులపై తమ అభిప్రాయాలు ఉత్సాహంగా వ్యక్తం చేశారు. పోటీలో విజేతలుగా నిలిచినవారు : ప్రథమ బహుమతి: షాదాబ్ పర్వీం, ద్వితీయ బహుమతి: ఏ. శ్రావణి, తృతీయ బహుమతి: ఆర్. హరితలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ: "డయాబెటిస్ నేడు చిన్నవారి నుండి పెద్దవారి వరకు అందరికీ ప్రమాదం. అది మనపై ఆధిపత్యం చెలాయించక ముందే మనమే నియంత్రించాలి. మంచి జీవనశైలి పాటిస్తే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది" అని సూచించారు.

వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ మాట్లాడుతూ ప్రతిరోజూ కొంత వ్యాయామం చేయాలి చక్కెర, కొవ్వు అధికంగా ఉన్న ఆహారాన్ని తగ్గించాలి కూరగాయలు, పండ్లు అధికంగా తీసుకోవాలి, ఒత్తిడిని తగ్గించాలి,రక్తంలో చక్కెర స్థాయిని తరచుగా పరీక్షించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగ ఇన్‌చార్జ్ డాక్టర్ ఎం. ప్రవీణ్ కుమార్, బి. శ్రీలత, జె. స్వాతి, డాక్టర్ సి. హెచ్. శివప్రసాద్, ఎం. వెంకటరమణమూర్తి, మల్లేష్ పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ మరియు బిసి మైనార్టీ డిగ్రీ విద్యార్థులకు స్కాలర్షిప్‌పై అవగాహన




మహబూబ్‌నగర్, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిది) ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్సీ ఎస్టీ మరియు బిసి మైనార్టీ డిగ్రీ విద్యార్థులకు స్కాలర్షిప్ పైన అవగాహన కార్యక్రమం శని వారం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్కాలర్షిప్ కమిటీ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఫ్రెష్ గా మరియు రెన్యువల్ విధానము స్కాలర్షిప్ కు ఎలా అప్లై చేయాలి మరియు స్కాలర్షిప్ ను పొందడం ఎలా అనే కార్యక్రమాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ప్రధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ గ్రేడ్ వన్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ కె కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా మరియు సుదర్శన్ అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్కాలర్షిప్ అప్లై చేస్తున్న సందర్భాలలో అప్లై ఏ విధంగా చేయాలి సమస్య వచ్చినప్పుడు ఏ విధంగా సాల్వ్ చేసుకోవాలి అనే విషయాన్ని కే.కృష్ణమోహన్ విద్యార్థులకు సూచించారు. అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుదర్శన్ స్కాలర్షిప్ అప్లై చేసుకోవడానికి ఆఖరి తేదీ డిసెంబర్ 31 -2025 వరకు ఉన్నది కావున వెంటనే అప్లై చేయనటువంటి విద్యార్థులు అప్లై చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహన్, కళాశాల స్కాలర్షిప్ కమిటీ కన్వీనర్ డాక్టర్ చింతల కిషోర్ కుమార్ అదేవిధంగా కో కన్వీనర్ డాక్టర్ బి అనిత సిబ్బంది మధుసూదన్ బాబు అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది శ్రీనివాస్, రాజు, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## లోకాదాలత్ క్రిమినల్, అపదర రుసుము కేసులు రాజీ మార్గం




కొల్లాపూర్ నవంబర్ 15 ప్రజా జ్యోతి. కొల్లాపూర్ మండల న్యాయ సేవ సంఘం కోర్టుల ప్రాంగణంలో శని వారం రోజు నిర్వహించబడిన ప్రత్యేక లోక్ అదాలత్ లో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు 1 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల లోని రాజీ పడదగ్గ సివిల్ మరియు క్రినల్ కేసులు మొత్తం 52 కేసులు రాజీ మార్గం ద్వారా అపరాధ రుసుము విధించి పరిష్కరించ బడ్డాయి ఇట్టి లోక్ అదాలత్ గురించి నాగర్ కర్నూలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారు సింగిల్ బెంచీ ఏర్పాటు చేసియున్నారు. బెంచీకి ప్రిసైడింగ్ ఆఫీసర్ గా దమ్ము ఉపనిషధ్వాని, చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికార సంఘం కొల్లాపూర్ సభ్యులుగా ఆర్ కురుమూర్తి న్యాయవాది మరియు కె మోహన్ లాల్ న్యాయవాది వ్యవహరించారు అధిక మొత్తంలో కేసుల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించిన కక్షిదారులకు న్యాయవాదులకు పోలీసు సిబ్బందికి మరియు న్యాయశాఖ సిబ్బందికి న్యాయమూర్తి దమ్ము ఉపనిషధ్వాని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏ.పి.పి శిరీష, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పోతుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి పి. బాలస్వామి, న్యాయవాదులు బి. భాస్కర్ రెడ్డి, టి. శివారెడ్డి, రాజేష్, నళిని, పిరంగి గోవింద్, పోలీసు కోర్టు కానిస్టేబుల్స్, న్యాయశాఖ సిబ్బంది హాజరయ్యారు.

## వృద్ధుల గౌరవం మన బాధ్యతే : మహబూబ్‌నగర్‌లో అవగాహన ర్యాలీ



మహబూబ్‌నగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా వృద్ధుల పట్ల గౌరవం, ప్రేమ, బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ శనివారం స్థానిక స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వృద్ధులు మన అనుభవ సంపద. వారిని ప్రేమగా, గౌరవంగా చూసుకోవడం ప్రతి మనిషి కర్తవ్యము. వారి అవసరాలు, భావోద్వేగాలు అర్థం చేసుకొని వారికి తోడుగా ఉండాలి అని అన్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద వృద్ధుల సంక్షేమం, వారి పట్ల గౌరవంతో వ్యవహరించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. వృద్ధుల మానసిక స్థితిని అర్థం చేసుకొని వారిని ఆదరించి, సమాజంలో భద్రత కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, అదనపు ఎస్పీ రత్నం, జడ్‌పిసి ఈఓ వెంకట రెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్, డీఎంహెచ్‌ఓ కృష్ణ, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, రాజసింహుడు, కోటిరెడ్డి, నాగేంద్రస్వామి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో కుక్కల బెడదను నివారించాలి

**కల్వకుర్తి, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి ) :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో కుక్కల బెడదను నివారించాలని శనివారం గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పిచ్చికుక్కలు ఎక్కువ కావడం వల్ల చిన్న పిల్లలను వృద్ధులను కరవడం జరుగుతుందని వాటిపైన సంబంధిత అధికారులకు తెలియజేసి వ్యాక్సిన్లు ఇప్పించాలన్నారు. కుక్కలు అధికంగా ఉన్నాయి వాటి బెడుదను నివారించాలని యువకులు కార్యదర్శి ని కోరారు. వినతిపత్రం అందచేసిన వారు తాళ్ల సురేష్ గౌడ్, వర్కాల దేవయ్య,బచ్చలకూర శ్రీశైలం, అంతారం బక్కయ్య, గొడుగు వెంకటేష్, సాయిబాబా, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.





## బ్లాస్టింగ్ తెగులు బాధిత వరి పొలాల పరిశీలన

**చిన్నంబావి మండలం: నవంబర్ 15 (ప్రజాజ్యోతి) రిపోర్టర్** చిన్నంబావి మండలంలోని అయ్యవారిపల్లి, వెల్లటూర్, చిన్నమారు, పెద్ద మారూర్, కొప్పునూర్ గ్రామాల్లో బ్లాస్టింగ్ తెగులు తీవ్రంగా ప్రబలడంతో రైతులు భారీ ఎకరాల మేర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారు శుక్రవారం ఈ పంట పొలాలను ప్రత్యక్షంగా సందర్శించి రైతుల పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు "రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక బృందాలను పంపించి నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని" డిమాండ్ చేశారు. పంట పరిస్థితిని పరిశీలించిన తర్వాత ఆయన బాధిత రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, యథాశీఘ్రం పరిష్కారం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు సోదరా భావంతో మెలగాలి

### - గ్రామ ప్రజలతో గ్రామ సమస్యల పై ఆరా - దామరగిద్ద ఎస్సై రాజు

దామరగిద్ద నవంబర్ 15(ప్రజాజ్యోతి): నారాయణపేట జిల్లాలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు గ్రామలలో శాంతి–భద్రతల పరిస్థితులను సమీక్షించడం రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కల్పించడం మత్తు పదార్థాల నివారణ లక్ష్యంగా దామరగిద్ద ఎస్ఐ రాజు శనివారం సాయంత్రం దామరగిద్ద మండలంలోని గడిమున్కన్ పల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ప్రజలతో ఇంటరాక్ట్ అవుతూ వారి స్థితిగతులు స్థానిక సమస్యలు భద్రతా అంశాలు తెలుసుకున్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా నిష్పక్షపాతంగా జరగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. అలాగే గ్రామాలలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రజలంతా కలిసి మెలిసి సోదరా భావంతో మెలగాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎవరికైనా ఒత్తిడి బెదిరింపులు ప్రలోభాలు ఎదురైతే వెంటనే పోలీస్ శాఖను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. గ్రామంలో సామరస్య వాతావరణం పరస్పర గౌరవం చట్టపరమైన అవగాహనపై సూచనలు చేశారు.

## ఆర్థిక సాయం అందజేత



అడ్డాకుల. నవంబర్ 15 (ప్రజాజ్యోతి) అడ్డాకుల మండలం కందూరు అనుబంధ గ్రామమైన చౌడయ పల్లి గ్రామానికి చెందిన సున్నపు పద్మ శుక్రవారం ప్రమాదవశాత్తు మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి మాజీ అధికార ప్రతినిధి కందూరు రమేష్ స్థానిక పెద్దలకు శనివారం 5 వేల రూపాయలు ఇవ్వగా వారు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, కురుటి రాములు, జోల్లు బాలస్వామి, . కురుమయ్య, రామస్వామి, యాదయ్య, కుల పెద్దలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులారా పిల్లలని జాగ్రత్తగా పెంచండి

## తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎస్పి రావుల గిరిధర్



**విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తగా పెంచాలని దురు వ్యసనాలకు లోను కాకుండా అప్రమత్తత కావాలని తల్లిదండ్రులకు వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ సూచించారు. పానగల్ మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి గ్రామంలో లిటిల్ స్టార్స్ హై స్కూల్ గ్రౌండ్లో బాలల దినోత్సవ సందర్భంగా బాలుల కళాజాతర అనే పేరుతో విద్యార్థుల చేత సాంస్కృతిక మేల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గిరిధర్ ఐపిఎస్ పాల్గొని రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ ను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పిల్లలకు తరగతి గది నుండి మన సంస్కృతి సాంప్రదాయాలు అలవర్చాలని, కలల పట్ల ఆసక్తి కల్పించాలని తెలియజేశారు, మరుగున పడుతున్న జానపద కళల్ని కాపాడుకోవాలని , సాహిత్య విలువలు లేని సినిమా పాటల వైపు పరిగెత్తడం మానుకోవాలని విద్యార్థులను కోరారు. ప్రకృతిని ప్రేమించాలని, ప్రకృతిలోని ప్రతి ఒక్కటి మానవాళికి ఎంతగానో సేవ చేస్తున్నాయని,దాన్ని రక్షించుకోవడం మన ధర్మమని తెలియజేశారు. తల్లిదండ్రులు పిల్లలకు మొబైల్ నుండి దూరం చేయాలని, పిల్లలు కోరిన కోరికలను తీర్చడం కోసం ప్రయత్నించవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రైమరీ దశ నుండి భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని లక్ష సాధన కోసం ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు. పాటలు ,నృత్యాల ద్వారా. సృజనాత్మకతను పెంపొందించాలని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. లిటిల్ స్టార్స్ విద్యార్థుల చేత దేశభక్తి , విద్యా ,సమానత్వం మరియు వివిధ రకాల పాటలకు నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్టార్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఎం శేఖర్ యాదవ్ కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు, జానపద కళాకారుల జిల్లా నాయకులు డప్పు స్వామి గంధం నాగరాజు తెలంగాణ సాహితీ కళాకారులు, వల్లభాపురం శ్రీను, డప్పు నరసింహ, శివలింగం, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ వంద ముగింపు.. ఉత్సాహాలను విజయవంతం చేయండి



నాగర్ కర్నూల్ 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు వేడుకలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కామ్రేడ్ ఏం బాల నరసింహ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ అచ్చంపేట నియోజకవర్గం కార్యదర్శి పేర్ముల గోపాల్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర వంద సంవత్సరాలు ముగింపు ఉత్సవాల సందర్భంగా రెండవ బస్సు జాత విజయవంతంగా చేయాలని ఈరోజు అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం విడుదల చేయడం జరిగింది, భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి ఇప్పటికీ ఎంతోమంది పేద బడుగు బలహీన సంబంధించిన ప్రజల కోసం నిరంతరం ప్రాణాలు ా స ు త ం లెక్కచేయకుండా వాళ్లకు అండగా ఉంటూ ఎన్నో సేవలు చేస్తూ ఎన్నో పోరాటాలు చేస్తూ ఈ యొక్క భారత కమ్యూనిస్టు పార్టీ అదేవిధంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో కూడా ముందుండి పోరాడి జస్ట్ స్వతంత్ర తెచ్చుకుంది ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలియజేస్తున్న ఈ సందర్భంగా రెండవ బస్సు జాత ఈరోజు (15) గద్వాల్ జిల్లా జాత ప్రారంభమై 17 నాడు నాగర్ కర్నూల్ జిల్లాలోకి రావడం జరుగుతుంది అందులోనే భాగంగా 17 నాడు మూడు గంటలకు అచ్చంపేట నియోజకవర్గానికి జాత ఆచంపేట్ బస్టాండ్ దగ్గరకి రావడం జరుగుతుంది అనంతరం ఈ యొక్క జాత డిండి మీదిగా కొత్తగూడెం జిల్లాకు 21 తారీకు నాడు చేరుకుంటుంది కావున ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని యొక్క బస్సు జాతను విజయవంతం చేయాలని కోరుతున్న ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐఎస్ఎఫ్ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గోరేటి నరేష్, కృష్ణ, రాజు, మంజుల, లాలయ్య, చిట్టమ్మ, నరేష్, స్వామి, శాంతమ్మ, దేవి మరియు పాల్గొన్నారు

# రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి ) : వరి సాగు చేస్తున్న రైతన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మెప్మా ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధరను కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పంటలను విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మసూద్, రమకాంత్, మాజీ కౌన్సిలర్ బాలు నాయక్,నాయకులు సతీష్, సంతు యాదవ్, దున్న భాస్కర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





## పలు వివాహాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

చిన్నంబావి నవంబర్ 15 (ప్రజాజ్యోతి) రిపోర్టర్ చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన దేశగొని పార్వతమ్మ దేశగొని రాముసు గౌడ్ ఇలా ఆహ్వానం మేరకు వారి కుమారుడు కిరణ్ కుమార్ గౌడ్ మరియు ప్రణీతల వివాహము ఈరోజు పెబ్బేరు సహారా ఫంక్షన్ హాల్లో హాజరైన మాజీ ఎమ్మెల్యే అదేవిధంగా కాలూరు గ్రామానికి చెందిన సోలిపురం మహేశ్వరమ్మ మద్దిలేటి ఆహ్వానం మేర కు వారి కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరుల ను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఉమ్మడి మండల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, తిరుపాలు, పిఎసిఎస్ డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, చక్రధర్ గౌడ్, బాలగౌడ్, ఆనంద్ యాదవ్, ఆటో కుర్మయ్య, తగరం కుర్మ య్య, రామకృష్ణ, మహేశ్వర్ రెడ్డి, స్వాములు, పాండయ్య, గంగేశ్వర్ గౌడ్, మద్దిలేటి,పెద్ద నరసింహ, నాగేంద్రం, శివారెడ్డి, మహేందర్ రెడ్డి హాజరై ఆశీర్వదించడం జరిగింది

## మొక్కల కొనుగోలు కేంద్రాన్ని జటప్రోలు లో ఏర్పాటు చేయాలి



కొల్లాపూర్ నవంబర్ 15 ప్రజా జ్యోతి. పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మరొకటి ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు శనివారంనాడు ప్రాథమిక సహకార సంఘం పెంట్లవెల్లి మండల సి ఈ ఓ వెంకట్ నర్సుకు జటప్రోలు గ్రామ రైతులు వినతి పత్రం సమర్పించారు. పెంట్లవెల్లి మండలానికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఒకటే ఉన్నది ఇంకొకటి ఏర్పాటు చేయాలి మాధవస్వామి నగర్లో అరకొరా వసతులు ఉన్నవి కాబట్టి మరో కొనుగోలు కేంద్రాన్ని జటప్రోలు లో ఏర్పాటు చేసి చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి ఇక్కడ మరొకటి ఏర్పాటు చేయాలని అన్నారు అలాగే ఎకరాకు 30 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేయాలని రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సింగోటి హనుమంతు కురుమయ్య చిన్న బాలయ్య పెద్ద నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం



అచ్చంపేట నవంబర్ 15 (ప్రజాజ్యోతి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం కొండనాగుల శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలోని ఓపెన్ డిగ్రీ ప్రథమ, తృతీయ మరియు ఐదో సెమిస్టర్ తరగతులు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి, ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ పరంగి రవి, సార్వత్రిక అధ్యయన కేంద్రం జాక్టో ప్రేమ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు తప్పనిసరిగా తరగతులకు హాజరై, విద్యా అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని వారు సూచించారు.

# వయోవృద్ధులను హింసించిన వారిపై చట్టపరమైన చర్యలు

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి): వయో వృద్ధులను హింసించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య అన్నారు. వయో వృద్ధుల అంతర్జాతీయ దినోత్సవంలో భాగంగా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బాలుర కళాశాల మైదానం వరకు వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా అడిషనల్



కలెక్టర్ లోకల్ బాడీస్, డీఎస్పీ వెంకటేశ్వర రావు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వయవృద్ధులను హింసించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత తమ తల్లిదండ్రులపై ప్రేమ అభిమానం చూపించాలని, వృద్ధాప్యంలో వారి బాగోగులు చూడాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా సీనియర్ సిటిజన్ హింసించిన వారికి పోషణ, రక్షణ, లేని ఎడల సంబంధిత అధికారితో కేసు నమోదు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.సుధారాణి, వయోవృద్ధులు వయోవృద్ధుల సంఘాలు, విద్యార్థులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నంబావి మండల ప్రజా పరిషత్‌కార్యాలయంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ అధికారులు సమావేశం

చిన్నంబావి నవంబర్ 15 (ప్రజాజ్యోతి) రిపోర్టర్ చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంపీడీవో సూర్య ఆదర్శ్ గౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ. నాగరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా బేగం, ఏపిఎం మద్దిలేటి, ఏపీవో ధనుంజయ రాజ్ కమిటీ సభ్యులుగా హాజరయ్యారు.సమావేశంలో బాలల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకు అనుసరించవలసిన విధానాలపై అధికారులు క్షుణ్ణంగా చర్చించారు. బాలలు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురికాకుండా ప్రతిఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.డ్రాప్ అవుట్ విద్యార్థుల



సంఖ్యను తగ్గించేందుకు అవసరమైన చర్యలను వివరించడంతో పాటు, బాల్య వివాహాలు, బాల కార్మికుల నియామకం వంటి చట్టవిరుద్ధ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.బాల్యవివాహాలకు సహకరించే తల్లిదండ్రులు, పెద్దలు, పూజారులు, పాస్టర్లు ఎవ్వరైనా సరే పోక్సో చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం వంటి సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ ఎ. నాగరాజు హెచ్చరించారు.అదేవిధంగా బాల కార్మికులుగా పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై, అలాగే వారి తల్లిదండ్రులపై కూడా కఠిన చర్యలు ఉంటాయని తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ వివరించారు. బాలల హక్కులను సంరక్షించి, వారి సర్వతోముఖ అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని సూచించారు.ఇక ప్రభుత్వం అందిస్తున్న విద్య హక్కుఆర్టిఇ చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని అధికారులు గుర్తు చేశారు.ఈ సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు, సీసీలు తదితరులు హాజరయ్యారు.

# పోలీసులు గ్రామాల్లో బీట్ డ్యూటీ అవగాహన కార్యక్రమం

దామరగిద్ద నవంబర్ 15(ప్రజాజ్యోతి):జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు దామరగిద్ద మండలంలోని లింగారెడ్డిపల్లి లోకుర్తి అన్న సాగర్ గ్రామాలలో శనివారం ప్రజలకు దామరగిద్ద బీట్ డ్యూటీ పోలీసులు రాజశేఖర్ గోవర్ధన్ లు బీట్ డ్యూటీ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దామరగిద్ద ఎస్సై రాజు తెలిపా రు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారి స్థితిగతులు సమస్యలు భద్రతా అంశాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పోలీసులు ముఖ్యంగా క్రిందివిషయాలపై అవగాహన కల్పించారు.



ప్రస్తుతం టెక్నాలజీతో పాటు పెరుగుతున్న సైబర్ నేరాల గురించి తెలియని లింకులు క్లిక్ చేయకూడదని ఓటీపీ బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని సూచనలు యువతలో వ్యాప్తి చెందుతున్న మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు వాటి చట్టపరమైన పరిణామాలు వివరించడం జరిగిందని తెలిపారు. అని గ్రామాల్లోకి వచ్చే అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అనుమానం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగిందని తెలిపారు. అని గ్రామాలలో ముందస్తు దొంగతనాలు జరుగకుండా ముందస్తు భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో ఈ బీట్ డ్యూటీ ద్వారా పోలీసులకు గ్రామ పరిస్థితులపై అవగాహన ఏర్పడడమే కాక గ్రామస్థుల్లో భద్రతపై నమ్మకం అవగాహన పెరిగినట్లు ఎస్ఐ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీట్ డ్యూటీ పోలీస్ సిబ్బంది రాజశేఖర్ గోవర్ధన్ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశైలం క్రూయిజ్ లాంచీ ప్రయాణంలో ఫన్నీ గేమ్స్ లో గెలుపొందిన టూరిస్ట్ లకు బహుమతుల ప్రదానం

కొల్లాపూర్ నవంబరు 15 ప్రజాజ్యోతి.కర్నూలు జిల్లా పరిషత్ ఛైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి కి బహుమతి అందజేసిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ. కృష్ణానదిలో సాగే సోమశిల – శ్రీశైలం క్రూయిజ్ లాంచీ ప్రయాణంలో టూరిజం సిబ్బంది పర్యాటకులను ఎంటర్ టైన్ చేయడానికి ఫన్నీ గేమ్స్ నిర్వహించడం జరిగింది.ఇందులో మొదటి బహుమతిగా గెలుపొందిన కర్నూల్ జిల్లా పరిషత్ ఛైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి కి నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ బహుమతిని అందజేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృష్ణానదిలో టూరిజం ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన తెలంగాణ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.





# బాలికల జూనియర్ కళాశాలలో పరిశుభ్రత లోపంపై కలెక్టర్ అసంతృప్తి

మహబూబ్‌నగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరిస్థితులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శనివారం స్వయంగా పరిశీలించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీసిన కలెక్టర్, అవసరమైన అదనపు సదుపాయాల జాబితాను అధికారుల నుంచి సేకరించారు. సందర్శన సందర్భంగా కళాశాల పరిశుభ్రత లోపించడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాంగణంలో చెత్త, చెదారం పేరుకుపోవడం, విరిగిన చెట్టు కొమ్మలు తొలగించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు చదివే ప్రదేశం పరిశుభ్రంగా, శుభ్రమైన వాతావరణంలో ఉండాలి. పరిశుభ్రతలేమిపై ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడలేం అని కలెక్టర్ హెచ్చరించారు. కళాశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రిన్సిపల్, సిబ్బందిని బాధ్యతగా వ్యవహరించాల్సిందిగా కలెక్టర్ సూచించారు.

# చెన్నంపల్లి సోమశిల రామాపురం గ్రామ శివారులో రైతులు

## భూమి కొత్త పాసు బుక్కులేని రైతులందరూ

## పాత పాసు బుక్కు ఆధార్ కార్డు రైతులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి

## మండల ఏఈఓ అధికారి రాధ.

**కొల్లాపూర్ నవంబర్ 15 ప్రజాజ్యోతి.**

**కొల్లాపూర్** మండలం చెన్నంపల్లి సోమశిల రామాపురం గ్రామ శివారులలో మొక్కజొన్న లేదా ఇతర పంటలు వేసి ఉండి ప్రస్తుతం భూమి కొత్త పాస్ బుక్ లు లేని రైతు లందరు రేపు ఉదయం 8 గంటలకు కొల్లాపూర్ మండల వ్యవసాయ అధికారి మరియు ఏ.ఈ.ఓ రాధ మరియు ఇతర 8 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు యొక్క సర్వే నెంబర్ దగ్గరకు వచ్చి వారు సాగు చేసిన పంటను అధికారులు పరిశీలించి పంట వేసిన రైతు ఆన్లైన్ ఆపిల్ చేసుకోవాలని అధికారులు సూచనలు. కావున చెన్నంపల్లి రామాపురం సోమశిల లో ఉన్న రైతులకు వ్యవసాయ అధికారులు గొప్ప అవకాశం ఆన్లైన్ ఆపిల్ చేసుకోవాలని రైతులకు సూచనలు మోకాపైకి అధికారులు ఆదివారం రోజు ప్రతి రైతు ఉదయం 8 గంటలకు వస్తారు రైతు మీ పొలము వద్దే ఉండి వేసిన పంట లో నిలబడి ఏ. ఈ.ఓ.తో ఫోటో దిగి ఆన్లైన్ చేయించుకోగలరు. ఆన్లైన్ చేయడానికి ఆప్షన్ ఆదివారం రోజు సాయంకాలం వరకు మాత్రమే ఈ అవకాశాలు ఉన్నట్లు అధికారులు సమాచారం. ఆన్లైన్ చేయడానికి ఆదివారం రోజు సాయంకాలం నాలుగు గంటలు వరకు మాత్రమే సమయం ఉన్నది. రైతులు గమనించగలరు. మీ తోటి ప్రతి రైతుకు సమాచారం ఇవ్వగలరు

గమనిక రైతులు వారియొక్క పాసుబుక్, ఆధార్ కార్డు తీసుకొని రాగలరు. ఏ.ఈ.ఓ రాధా రైతులకు ప్రకటన ద్వారా తెలిపారు.

# ప్రభుత్వం కల్పించే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి





## స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**కల్వకుర్తి, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి ) :** ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయి కి చేరుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర వసతి గృహంలో వారం రోజుల క్రితం ఓ ఉపాధ్యాయుడు 36 మంది 9వ తరగతి విద్యార్థులపై చేసుకోవడం జరిగింది. అలాగే శుక్రవారం ఇద్దరు విద్యార్థులు గొడవ పడడంతో ఒక విద్యార్థి తల పగలడంతో తో గాయపడ్డ విద్యార్థి తల్లిదండ్రులు హాస్టల్ దగ్గరికి వచ్చి ప్రిన్సిపాల్ ను నిలదీశారు. దాంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసతి గృహాన్ని సందర్శించి సంఘటనలకు సంబంధించిన వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతమైతే కఠిన చర్యలు తప్పవని ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులను మందలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఇష్టపడి చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలకు,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.పేద విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్యను అందిస్తుందని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం అని ఈ సందర్భంగా తెలియజేశారు.విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న బోజనం,యూనిఫామ్స్,పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందిస్తు విద్యార్థులను విద్యలో, క్రీడలో ప్రోత్సహిస్తుందని అన్నారు.బాగా చదివి ఉన్నత స్థానాలలో స్థిరపడలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల మేధో శక్తిని గ్రహించి వారికి అర్థమయ్యే విధంగా బోధించి వారి సామర్థ్యాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను,వంట రూములను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, మాజీ కౌన్సిలర్ బాలునాయక్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమాకాంత్, నాయకులు సంజీవ్ యాదవ్, సంతు యాదవ్, దున్న భాస్కర్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## -లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్

**నాగర్ కర్నూల్ : నవంబర్ 15 ప్రజా జ్యోతి**

రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డి.రమాకాంత్ అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లాకోర్టు ప్రాంగణంలో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు.కార్యక్రమానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డి. రమాకాంత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా జిల్లా న్యాయమూర్తి రమా కాంత్ మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని లోక్ అదాలత్ ద్వార కేసులను పరిష్కరించుకుంటే సమయంతో పాటు డబ్బు అదా అవుతుందన్నారు.ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు,కుటుంబ కేసులు,మోటారు వాహన యాక్సిడెంట్ కేసులు,భూ వివాద కేసులు,బ్యాంకు కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు. స్పెషల్‌సెషన్స్ జడ్జి నసీమ్ సుల్తాన మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలకు సమయం మరియు డబ్బు ఆదా అవుతాయని కక్షి దారులు తమ దీర్ఘ కాలిక కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేసుకోవాలన్నారు.అనంతరం లీగల్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించి అగ్నిమాపాక శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ అవగాహన కల్పించి విద్యార్థినిలకు ప్రత్యక్షంగా ఫైర్ సేఫ్టీ కృత్యాలను చూపించారు.అదేవిధంగా జడ్పి



హై స్కూల్ గర్ల్స్ నాగర్ కర్నూల్ పాఠశాల విద్యార్థినిలకు శానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్, వాలీబాల్,చెస్ బోర్డ్,సానిటరీ పాడ్స్,వంద,ఐదు రూపాయల కాయిన్స్ ను ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి కి అందించారు.ఈ కాయిన్స్ ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కాంత్ రావు డొనేట్ చేసారు.వచ్చేనెల 13 వ,తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.నేడు నిర్వహించిన స్పెషల్ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 200 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా కోర్టు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శృతి దూత,సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీ నిధి, బార్ అధ్యక్షుడు రవికాంత్ రావు,అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, డిఎస్పీ శ్రీనివాసులు,ఆర్.టి.సీ డిపో మేనేజర్ యాదయ్య,అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణమూర్తి,వెహికల్ ఇన్స్పెక్టర్ మహేష్,ఎంఈఓ భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు.